# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 01 మార్చి, 2026 | పేజీలు :08




కన్నులపండువగా నృసింహుడి కల్యాణం




### ఇల్లందకుంట పాఠశాలలో
## న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట యందు జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా కె.వీణ ప్రణతి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, బాల బాలికలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే కంప్లైంట్ చేసినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని, మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, మైనర్ బాల బాలికలు వాహనం నడిపినట్లయితే చట్టరీత్యా నేరమని, వాహన లైసెన్స్ రావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ అన్ని కలిగి ఉండాలని, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. పి.బి. కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జ్, సబ్ కోర్టు హుజరాబాద్ మాట్లాడుతూ, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలు, లైంగిక వేధింపులు, చెడు వ్యసనాలు అలవర్చుకోకూడదని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ వాటిని ఉపయోగించకూడదని వాట్సాప్‌లో వచ్చేటువంటి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు చెప్పకూడదని అలా చేసినట్లయితే మన ఫోన్ హ్యాక్ అవుతుందని మనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, మన వివరాలు అన్నీ ఎదుటి తరువాయి 2లో..

## కొండగట్టు ఇఒ బదిలీ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో శ్రీకాంత రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య ఉత్తర్వులు జారి చేశారు. ఆయనను మహబూబ్ నగర్ జిల్లా మాన్యంకొండ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాంత్ రావు కొండగట్టులో ఈవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేవాలయ అభివృద్ధి పాలనలో ,సిబ్బంది నిర్వహణలో పారదర్శకతకు కృషి చేశారు. దేవాలయంలో పలు సంస్కరణలు చేపట్టారు. శ్రీకాంత్ రావు తరువాయి 2లో..



# జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా పాలకవర్గం అంకితభావంతో పని చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశాన్ని చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదనలు పంపడంతో పాటు ప్లాస్టిక్ రహిత పట్టణంగా జగిత్యాలను తీర్చిదిద్దాలన్నారు. పట్టణ ప్రజలు మున్సిపల్‌కు సహకరించి సకాలంలో అన్ని రకాలు పన్నులు చెల్లించాలన్నారు. ముఖ్యంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. ప్రజల సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి మరింత సాధ్యమవుందన్నారు. అనంతరం నూతన చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందన్నారు. రానున్న రంజాన్, శ్రీరామ నవమి, వివిధ దేవాలయాల్లో నిర్వహించనున్న కళ్యాణోత్సవాలకు రూ.29.31 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గాను రూ. 95 వేలు కేటాయించామన్నారు. అనంతరం ఎజెండాలో పొందుపరిచిన 11 అంశాలపై సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. కమిషనర్ స్పందన, వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్మున్నా తదితరులు ఉన్నారు. అంతకు ముందు 17వ వార్డులో చైర్ పర్సన్ వాణి పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి తరువాయి 2లో..

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



మేయర్ కొలగాని శ్రీనివాస్

2

## ఎసిపి పోలీస్‌స్టేషన్ తనిఖీ



2

### లండన్‌లో అగ్నిప్రమాదంలో
## జిల్లా విద్యార్థి మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ పట్టణానికి చెందిన ఓ అంతర్జాతీయ విద్యార్థి లండన్‌లో అగ్ని ప్రమాదంలో మృతి చెందాడు. లండన్‌లోని తరువాయి 2లో



## రెండు ఇటుక బట్టీలు సీజ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ సమీపంలో కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించని రెండు ఇటుక బట్టీలను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ఆదేశాల మేరకు సీజ్ చేసినట్టు పెద్దపల్లి డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్ తెలిపారు. రాఘవపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎంఎస్‌బి, విబిసి ఇటుక బట్టీలు నిబంధనలకు వ్యతిరేకంగా, కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్నందున సీజ్ చేసినట్టు తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి పలు సూచనలు చేశారు. కౌన్సిలర్ కమాల్ తదితరులు ఉన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి పత్రిక విలేకరులను ఆహ్వానించడంతో పాటు సమావేశ మందిరంలోకి అనుమతులు ఇవ్వాలని 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య సమావేశంలో డిమాండ్ చేశారు. అలాగే 50 వార్డుతో పాటు పట్టణంలో వీధి కుక్కలకు చర్మవ్యాధి సోకి ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని, తక్షణమే అరికట్టాల్సిన భాధ్యత అధికారులు వహించాలని కౌన్సిలర్ ములస్తం లావణ్య కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి నిషేదించేలా పాలకవర్గం చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి చైర్ పర్సన్, కమిషనర్‌లకు ప్రత్యేక వినతి పత్రాలు అందజేశారు.

## కొండగట్టు ఇఒ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో ఇప్పటివరకు ఆలయానికి ఈవోగా ఎవరిని నియమించలేదు. ఈయన పనిచేసిన కాలంలో విఐపి భక్తులు ,సామాన్య భక్తులు అని తేడా లేకుండా అందరికీ ఒకే రకంగా దర్శనం కల్పించారు. ఆలయానికి ఆదాయం పెంచడానికి చాలా కృషి చేశారని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చే ఈవో ఆలయ ఆదాయానికి దృష్టి పెట్టకుండా, కనీస మౌలిక సదుపాయాల మీద దృష్టి సారించాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4748) మంది హాజరు కావాల్సి ఉండగా, (4668) మంది హాజరు కాగా, (80) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, శనివారం 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, శనివారం పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లండన్‌లో అగ్నిప్రమాదంలో జిల్లా విద్యార్థి మృతి

(మొదటి పేజీ తరువాయి)

క్రాయ్డన్ ప్రాంతంలో అద్దె ఇంట్లో 24న మంగళవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కామినేని సాయిశ్రీకర్ (26) మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశాడు. ఆయనను క్రాయ్డన్ యూనివర్సిటీ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ ఘటనలో ఆయనతో పాటు నివసిస్తున్న మరో విద్యార్థి గంటి అభిషేక్ (28) ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లా పెద్దాపురం వాసి పొగతో ఉక్కిరిబిక్కి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో రూమ్‌మేట్ మంటల నుంచి బయటపడినా గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అభిషేక్ మరణ విషయాన్ని లండన్ లోని యుకె కాన్సులేట్ అధికారులు బుధవారం ఫిబ్రవరి 25న ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆరు నెలల క్రితం స్వగ్రామానికి వెళ్లి తిరిగి యుకెకు చేరుకున్నాడు. అభిషేక్ తండ్రి గంటి ఆస్కార్‌రావు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శిగా పని చేస్తున్నారు. సాయిశ్రీకర్ తల్లిదండ్రులు కామినేని ఆంజనేయ ప్రసాద్, పోకల రేణుక నిజామాబాద్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్నారు. ఆయన తల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. సాయి శ్రీకర్, అభిషేక్ ఇద్దరూ యుకెకె ఎంబిఎ చదవడానికి వెళ్లి చదువు పూర్తి చేసి లండన్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇద్దరి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతదేహాలను స్వదేశానికి త్వరితగతిన తరలించేందుకు భారత కాన్సులేట్ అధికారులను వారు అభ్యర్థించారు.

# ప్రజల సమస్యలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు



సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని 40వ డివిజన్ లోని తిరుమల నగర్ నుండి కట్ట రాంపూర్, హనుమాన్ నగర్ వెళ్లే రహదారి గతకొన్ని సంవత్సరాలుగా తవ్వి వదిలేయడం ద్వారా వాహనాలు, పాదాచారులు నడవలేని దుస్థితిలో ఉన్నారని దీనిని బాగు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని పైడిపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో పైన పటారం లోన లోటారంలాగా రోడ్ల నిర్మాణం జరుగుతుందని ప్రధాన రహదారులను బాగు చేస్తున్నారు తప్ప అంతర్గత రహదారులను పట్టించుకునే నాధుడే కరువైందని ఆరోపించారు. నూతనంగా ఎన్నికైన మేయర్ పెండింగ్‌లో మధ్యలో నగరంలో నిలిచిపోయిన రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. రోడ్ తవ్వి సంవత్సరాలైనా పెండింగ్‌లో ఉన్న తిరుమల నగర్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కరీంనగర్ నగరంలోఅద్వానంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేయించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఇంత అధ్వానంగా ఉన్న రోడ్డును బాగు చేయించడంలో కమిషనర్ నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ సిటీలో నిధులు వందల కోట్లు ఇచ్చామని రోడ్డు వేస్తామని ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేశారని ప్రజాప్రతినిధులు దీనిని ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు విమర్శించారు. గతంలో స్మార్ట్‌సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నగరంలోని ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో 'పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యవరణాన్ని రక్షిద్దాం' అనే నినాదంతో ముద్రించిన వాల్‌పోస్టర్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని గుర్తెరగాలని, మన పరిసరాలు పరిశుభ్రంగానే ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని తెలిపారు. తనవంతు కర్తవ్యంగా కరీంనగర్ కార్పోరేషన్‌లో ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్‌ను శాలువా, మెమొంటోతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్, సంస్థ సభ్యులు డాక్టర్ గుండా శ్రీనివాస్, టి.తిరుపతి, ఎం.శేఖర్, ఎం.శ్రీనివాస్, తదితరులున్నారు.

# రోడ్డు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** రోడ్డు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే పోలీస్ శాఖ ప్రదాన లక్ష్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆటో, బస్సు, లారీ తదితర వాహనాల డ్రైవర్లకు వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవపరమున్నవారికి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాలతోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన కలిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతోనే జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఢిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడతోనే జరుతున్నాయన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగ్గా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సీఐలు కరుణాకర్, రవీందర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, వైద్యులు మృదుల రెడ్డి, సుదీప్ తదితరులు ఉన్నారు.

## నేషనల్ సైన్స్‌డే, ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని గీతా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు, వివిధ రకాల వంటకాలను తయారు చేసుకుని పాఠశాలలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల చైర్మన్ గుర్రం ఆనందరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులున్నారు.

## ఇల్లందకుంట పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తికి తెలిసిపోతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. మీకు తెలిసిన లేదా మీ గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే స్పందించి అట్టి వివాహాలను నిలుపు చేయడానికి ప్రయత్నించాలని పోలీస్‌కి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఎట్టి పరిస్థితులలోనూ ఇలాంటి విషయాలను మీ స్నేహితులకు, మీ బంధువులకు ప్రోత్సహించకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.భాస్కర్, గ్రామ సర్పంచ్ దార సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ ఉపాధ్యాయులు కె.జయప్రకాష్, సిహెచ్.వేణు, ఎం.సమ్మిరెడ్డి, జి.అన్నపూర్ణ, కే.సత్యం, ఏ.సురేష్, సిహెచ్.రామకృష్ణ, జే.రాధిక రాణి, లావణ్య, కే.శంకర్, ఎం.ఐలయ్య, డి.ఉమాదేవి, ఆర్.దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, విశ్వతేజ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎసిపి పోలీస్‌స్టేషన్ తనిఖీ

**ప్రజాపక్షం/గంగాధర:** కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అధికారి సోహం అధికారిక ఇన్స్‌పెక్షన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గంగాధర పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సంధర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్టానా నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. స్టేషన్‌లో అమలులో ఉన్న 5ఎస్ విధానం అమలుతీరును పరిశీలించి విధానం మరింత సమర్దవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదే విధంగా స్టేషన్ పరిధిలో సీజ్ చేయబడిన వాహనాలను తనిఖీ చేసి వాటి సంరక్షణ రికార్డు నిర్వహణ, కోర్టు కేసులకు సంబంధించిన విధానపరమైన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతమైన పారదర్శక, నాణ్యమైన సేవలు అందించేందుకు పోలీసు సిబ్బంది కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఐ వంశీకృష్ణ, గన్నేరువరం ఎస్ఐ నరేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఆల్ ఇండియా ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అభ్యాస పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జాతీయ స్థాయిలో 2వ ర్యాంకును ఆరుగురు విద్యార్థులు, మూడవ ర్యాంకును నలుగురు విద్యార్థులు దక్కించుకున్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెడల్స్, మెమోంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరుకంటి రాము, మాజీ కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, పాఠశాల కరస్పాడెంట్ బోగ రవి ప్రసాద్, శ్రీదేవి, నాయకులు కొలగాని సత్యం, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐపిఎస్ విద్యార్థులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. విశ్వం హెడ్ టెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పెల్ బి పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదివారం నిజాంబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏం సంచిత్ మూడవ తరగతి, వి తనీష్ రావు ఐదవ తరగతి, ఎం సాహితీ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు మరింత ప్రతిభ చూపాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం సందర్శన



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శనివారం సందర్శించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు. వీరి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులున్నారు.

## ఘనంగా సివిల్ రైట్స్‌డే



**ప్రజాపక్షం/చొప్పదండి:** మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ మాచర్ల రమాదేవి ఆధ్వర్యంలో సివిల్‌రైట్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిడివో వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలన్నారు. అక్కడి ప్రజలకు రాజ్యాంగంలోని ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన పౌరహక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ త్రిపాల్‌సింగ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి

### ఆరవ డివిజన్ జనగామ కార్పొరేటర్‌ను సన్మానించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని సిపిఐ జనగామ డివిజన్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 11 న జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి కార్పొరేటర్‌గా విజయం సాధించిన తోకల శ్యామనిరమేశ్‌లకు సిపిఐ జనగామ డివిజన్ సమితి ఆధ్వర్యంలో కార్పొరేటర్ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ జనగామ డివిజన్ నాయకులు అర్కటి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, కంది సత్యనారాయణలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

### నివాళులర్పించిన అంగన్వాడి టీచర్లు, నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ మొగిలి రజిత (32) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. శుక్రవారం రాత్రి రజిత పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను హుటాహుటిన ప్రవేట్ వాహనంలో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స పొందుతున్న తరుణంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంగన్వాడి టీచర్ రజిత మృతి చెందిన పట్ల మృతురాలి కుటుంబ సభ్యులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ముత్తారం మండలంలోని అంగన్వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు శోభ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో చురుగ్గా పాల్గొంటూ శిబిరంలో పలు మార్లు దీక్షలో కూర్చున్న రజిత మృతి చెందడంతో సహచర అంగన్‌వాడీలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆమె అంత్యక్రియలు శనివారం స్వగ్రామంలో జరిగాయి. ఆమెకు భర్త శ్రీనివాస్ పాటు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. కాగా అంగన్వాడి టీచర్ మృతి పట్ల గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, కారోబార్ అక్కపాక ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు నివాళులర్పించారు.

# టిబి వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనలు పాటించాలి

### డాక్టర్ అమరేందర్ రావు



**ప్రజాపక్షం/ముత్తారం :** టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనలు తప్పక పాటించాలని డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. శనివారం ముత్తారం మండలంలోని ఓడేడు, మచ్చుపెట గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా, నిర్ణీత సమయానికి వేసుకోవాలి. వ్యాధి లక్షణాలు తగ్గినప్పటికీ, చికిత్స కోర్సును సాధారణంగా 6 నెల ల నుండి 1 సంవత్సరం వరకు మధ్యలో ఆపివేయకుండా వాడలన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో టీబి స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓడేడు, మచ్చుపేట గ్రామపంచాయతీలోని టీబీ చాంపియన్స్ కలసి వారికి టీబీ మీద అవగాహన వారి యొక్క ఆక్టివిటీస్ మారిన పద్ధతులను వారికి వివరిస్తూ వారి ద్వారా వివరాలను తెలుసుకొని టీబీ వ్యాధి లక్షణాలను, జాగ్రత్తలు టీవీ పరీక్షలు ఎప్పుడు చేసుకోవాలి ఒకవేళ టీబీ పాజిటివ్ వస్తే మందులు ఏ విధంగా వాడాలి అనే విషయాలపై వివరణలు తీసుకుంటూ ఆయా విషయాలపై చర్చించడం జరిగినది టీబీ వ్యాధి పరీక్షలు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేస్తున్నారు. మన ఆరోగ్య కేంద్రంలో చేయ మందులు ఉచితంగా లభిస్తాయని క్షయ వ్యాధికి ఎవరు భయపడకూడదని వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు తెలిపినారు దీనిలో టిబి ఇంపాక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, పల్లె దావకాన ఇంచార్జ్ బొల్లం దీప్తి, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, వైద్య సిబ్బంది సుజాత, లత, రజిత కల్పన, శైలజ ఉన్నారు.

# బండి సంజయ్ అబద్ధాలతో ధర్మం తప్పుతున్నాడు

### బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ధర్మం పేరుతో రెండు సార్లు ఎంపిగా గెలిచి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ అన్నీ అబద్ధాలు చెబుతూ ధర్మం తప్పుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎద్దేవా చేశారు. రెబల్‌గా పోటీ చేస్తే 15 ఏళ్లు సస్పెండ్ చేస్తామన్న బండి సంజయ్ ఏ ధర్మం పేరుతో రెబల్స్‌ను బిజెపిలో చేర్చుకున్నారో జవాబు చెప్పాలన్నారు. మహిళ ఓట్లతో బిజెపి 30 సీట్లు గెలిస్తే డిప్యూటీ మేయర్‌గా మహిళలు పనికిరారా? అని ప్రశ్నించారు. మహిళలకు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వకుండా ధర్మం తప్పిన బండి సంజయ్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు. బిజెపి నుంచి గెలిచిన 19 మంది మహిళ కార్పోరేటర్లలో ఏ ఒక్కరూ డిప్యూటీ మేయర్‌కు అర్హులు లేరా? అని ప్రశ్నించారు. మాజీ మేయర్‌ను సునీల్‌రావును అవినీతి పరుడన్న బండి సంజయ్ డిప్యూటీ మేయర్‌గా నియమించడం ధర్మం తప్పినట్టు కాదా? అని నిలదీశారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో 51వ డివిజన్‌లో 16 లక్షలతో మంజూరైన పనిని తన ఘనతగా బండి సంజయ్ చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చే శక్తి వారికి ఉన్నట్లయితే వారి ఇంటి చుట్టూ వేసిన రోడ్లన్నీ మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ఎందుకు రోడ్లు వేశారని ప్రశ్నించారు. ధర్మం తప్పిన బండి సంజయ్‌ను ఆయన నమ్మే అమ్మవారు సైతం క్షమించదన్నారు. చిత్తశుద్ధి ఉంటే పార్టీలకతీతంగా 66 మంది కార్పోరేటర్లను సిఎం వద్దకు తీసుకెళ్లి కరీంనగర్ కార్పోరేషన్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నమ్మకద్రోహానికి కేరాఫ్ అడ్రస్ డిప్యూటీ మేయర్ సునీల్‌రావు అని, అతని పట్ల బండి సంజయ్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మాజీ కార్పోరేటర్ అనూప్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అరెరవి గౌడ్, చేతి చంద్రశేఖర్, బండ శ్రీకాంత్, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాస్‌రెడ్డి, హనుమల్ల ఉమా శంకర్, సత్తినేని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుడి వైద్య ఖర్చులకు రూ.1.26 లక్షలు విరాళాలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఒకవైపు పక్షవాతంతో ఇబ్బందులు పడుతుండగా మరో వైపు జారిపడగా కాలు విరిగి మంచాన బారిన పడిన ఓ నిరుపేద వృద్ధుడికి సామాజిక మిత్రులు రూ.1.26 లక్షలు విరాళాలు అందించారు. కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా కేంద్రానికి చెందిన యోగప్ప, నర్సమ్మ వృద్ధ దంపతులు అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. యోగప్పకు పక్షవాతం సోకడంతో కుడి చెయ్యి పనిచేయడం లేదు. భార్య నర్సమ్మ కొందరి ఇళ్లలో బట్టలు ఉతుకుతూ, కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. యోగప్పకు కాలు విరదంతో శస్త్ర చికిత్సకు డబ్బులు లేక మంచానికే పరిమితమయ్యాడు. యోగప్పపరిస్థితిని తన ఫేస్‌బుక్ మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఫిబ్రవరి 3న ఫేస్‌బుక్‌లో వృద్ధుడి వైద్యానికి సాయం చేయాల్సిందిగా కోరుతూ పోస్ట్ చేశాడు.స్పందించిన దాతలు నర్సమ్మ బ్యాంకు ఖాతాకు రూ.1.26 లక్షలు విరాళాలు పంపించారు. దాతల సాయంతో శస్త్ర చికిత్స పూర్తి కాగా, మిగిలి డబ్బులను తదుపరి వైద్య ఖర్చుల కోసం ఉపయోగించుకుంటారని రమేష్ తెలిపాడు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/చొప్పదండి :** పట్టణంలోని ఆరోవార్డు గాంధీనగర్‌కు చెందిన సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి డిసిసి అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వద్లూరి అనూష్ శ్యాంసుందర్, స్థానిక యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నర్సయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/రాయికల్ :** ఇటీవల ఉదయం వాకింగ్ చేస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు.మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ ,నాయకులు తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, బొంగోని భూమా గౌడ్, కడకుంట్ల నరేష్, మున్ను, కొత్తపెల్లి గోపాల్, పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి, బత్తిని నాగరాజు, కాశవేణి రాజేష్, షాకీర్, మంద రమేష్,రాజీవ్, శివ, రాజారెడ్డి, హరీష్, సుదీర్ పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం




**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలపాక రాధ రాజు, జీపివో శంకరయ్య, హెచ్‌డబ్ల్యుఓ చంద్రశేఖర్, పిసి విజయ్, ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి సతీష్, కుల సంఘం అధ్యక్షులు కొలపాక సతీష్, మోదిగం రాజ నర్సయ్య, బెజ్జంకి రమేష్, తోట రాజం, మంగళపల్లి లచ్చం, కుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో సైన్స్ భాగం చేసుకోవాలి







## మానేరులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** దైనందిన నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు సైన్స్‌ను భాగం చేసుకోవాలని, సైన్స్ భవిష్యత్తుకు మార్గదర్శకంగా అని మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అన్నారు. శనివారం సివి రామన్ ఎఫెక్ట్ డేను పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మానేరు విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి అద్భుత ప్రదర్శనలు చేశారని కొనియాడారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌లో పాఠశాలకు చెందిన అమర్‌నాథ్ పలువురు మన్ననలను పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్‌పై విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డి, ప్రిన్సిపల సరితారెడ్డితో పాటు వైస్ ప్రిన్సిపల్‌లు, కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలు, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వావిలాలపల్లిలోని సెయింట్‌పాల్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్‌ఫేర్ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు, ప్రయోగాలను ప్రదర్శించి తమ ప్రతభను చాటుకున్నారు. ప్రిన్సిపల్ ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సంధర్బంగా శనివారం సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్, అర్చన లు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రాజెక్టులు తల్లి దండ్రులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాయోగికంగా అర్థం చేసుకునే విధంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల కరెస్పాండెంట్ జి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** విద్యానికేతన్ హై స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" (Raman Effect) ఆవిష్కరణను స్మరించుకుంటూ ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహించబడింది.శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని మరింత రగిలించింది. ఈ సందర్భంగా గాయత్రి ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ మేడం రజని దేవి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి సైన్స్ ఫేర్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే అనేక వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. పాఠశాల యాజమాన్యం, సైన్స్ టీచర్స్ విద్యార్థులను అభినందించారు. గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది.



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైన్స్ డే ఘనంగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ జి.శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ శ్రీకాంత్ రిబ్బన్ కత్తిరించి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ సందర్శించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన కొన్ని ప్రాజెక్టులు ప్రస్తుత సమాజంలో అవగాహనకు ఎంతో ఉపయోగమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు మాట్లాడుతూ మనం ఈ సైన్స్ డే సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జరుపుకుంటాము. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మూఢనమ్మకాల గురించి, మన సోలార్ సిస్టం గురించి ప్రదర్శన రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, జె.మాధవి, డైరక్టర్ జె తిరుపతి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.




రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ పరిశోధనాత్మక భావనలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోరుట్ల :** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించాలని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మైనార్టీ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించి సమాజంలో వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని మూఢనమ్మకాలను దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ సంబంధిత అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి శంకర్ కళాశాల కోఆర్డినేటర్ లావణ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామడుగు :** మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయుష్ డాక్టర్ రజిత ఆయుష్ స్టాఫ్ మెంబర్ శ్రీహర్ష మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్ మోహన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను చూసి వారు అభినందించారు. పేరెంట్ కమిటీ అధ్యక్షుడు కిన్నెర వీర శేఖర్, వార్డ్ మెంబర్ అర్చన పేరెంట్ కమిటీ మెంబర్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ ప్రయోగాలతో, ప్రతిభ నైపుణ్యంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల కో ఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్‌లోని సెయింట్‌జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్‌ఇ)లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు అద్భుతమైన సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని స్మరించుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, సైన్స్ బృందం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

# ప్రాణాపాయ గుండె జబ్బుతో ఉన్న గర్భిణికి సురక్షిత ప్రసవం




## మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్యుల ఘనత

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో కూడిన హైరిస్క్ గర్భధారణ కేసులో యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్‌పేట వైద్యులు తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడారు. తీవ్రమైన పల్మనరీ ఆర్టీరియల్ హైపర్‌టెన్షన్, జన్యుపరమైన గుండె వ్యాధి చరిత్ర ఉన్న 29 వారలు గర్భధారణలో ఉన్న 21 సంవత్సరాల గర్భిణికి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి 29 వారాలు రోజుల ముందస్తు శిశును సురక్షితంగా ప్రసవించేలా చేశారని శనివారం కరీంనగర్‌లో మీడియా సమావేశంలో యశోద మలక్‌పేట వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక ఎన్‌ఐసియు సంరక్షణలో ఉంచి ముందస్తుగా జన్మించిన శిశువును సైతం ప్రాణాపాయం నుంచి బయటపడేసినట్లు పేర్కొన్నారు. ఈ మహిళకు బాల్యంలో గుండె రంధ్రం శస్త్రచికిత్స జరిగిన నేపథ్యం ఉందని, తీవ్ర పల్మనరీ హైపర్‌టెన్షన్ కారణంగా గర్భధారణ కొనసాగడం తల్లి ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ప్రసూతి, కార్డియాలజీ, క్రిటికల్ కేర్, అనస్తీసియా విభాగాల వైద్యుల సమన్వయంతో అత్యవసర ప్రీటర్మ్ లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ యేడాది జనవరి 5న ఎపిడ్యూరల్ అనస్తీసియా, సెంట్రల్ లైన్ మానిటరింగ్‌తో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యిందని తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో తల్లి గుండె స్పందనలు, రక్తపోటును క్షుణ్ణంగా పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. తల్లి స్థిరంగా కోలుకున్నట్లు తెలిపారు. 1.1 కిలోల బరువుతో పుట్టిన ఆడ శిశువుకు పుట్టిన వెంటనే శ్వాసలో ఇబ్బంది, ఇన్‌ఫెక్షన్ అనుమానం, ప్లేట్లెట్లు తక్కువగా ఉండడం, పిడిఏ ముందస్తు పసికందులో కనిపించే జాండీస్ వంటి సమస్యను గుర్తించినట్లు తెలిపారు. వెంటనే శిశువును ఎన్‌ఐసియులో చేర్చి సర్ఫాక్టెంట్ థెరపీ, వెంటిలేటర్ సహాయం, యాంటిబయాటిక్స్, గ్లూకోజ్, మెటబాలిక్ పర్యవేక్షణ అందించినట్లు వివరించారు. క్రమంగా శిశువు శ్వాసలో మెరుగుదల కనిపించి ఇన్‌ఫెక్షన్ సూచికలు నియంత్రణలోకి వచ్చి ప్లేట్‌లెట్ స్థాయిలు మెరుగుపడ్డాయని తెలిపారు ఫీడ్స్‌ను సహించగలిగే స్థితికి చేరుకుని శరీర ఉష్ణోగ్రతను నిలుపుకునే స్థిరత్వం సాధించినట్లు తెలిపారు. జనన బరువు 1.1 కిలోలు కాగా డిశ్చార్జి సమయానికి 1.6 కిలోల బరువుతు స్థిర స్థితిలో జనవరి 16న డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. క్లిష్టమైన గుండె సంబంధిత గర్భధారణలు, అత్యంత ముందస్తు శిశువుల అత్యవసర పరిస్థితులను నిర్వహించేందుకు అవసరమైన అత్యాధునిక వైద్య సదుపాయాలు యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో డాక్టర్ లేపాక్షి దాసరి, డాక్టర్ పవన్ పొద్దార్, యశోద ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదురలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ బోనాలు, పట్నాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ పట్నాలు మహోత్సవానికి హాజరై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కి ఘన స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాలు వదలాలి.. శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

**ప్రజాపక్షం/దిలవార్‌పూర్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే మూఢనమ్మకాలను వీడి,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని దిలవార్‌పూర్ మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) పి. సదానందం పిలుపునిచ్చారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన సందర్శించారు.ప్రస్తుత ప్రపంచం సైన్స్ ఆధారంగానే నడుస్తోందని,సైన్స్ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు.గొప్ప శాస్త్రవేత్తల సేవలను ఉదాహరిస్తూ,విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకుని చిన్న చిన్న ప్రయోగాలతో భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులతో అద్భుతమైన సైన్స్ ప్రాజెక్టులు చేయించిన ఉపాధ్యాయులు ఎ.నాగభూషణం,గంగామోహన్, పోశెట్టి, శ్రీప్రియ,లక్ష్మ ణ్ రావు,శేఖర్‌లను ప్రత్యేకంగా అభినందించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్విజ్,ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలను బహుమతులు అందజేశారు.అనంతరం సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ,పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్! నిర్మల్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘనంగా సంబరాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు న్యాయస్థానంలో క్లీన్ చిట్ లభించడంపై నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.శనివారం జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ అధ్యక్షతన ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు కేజ్రీవాల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంపిణీ చేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. సయ్యద్ హైదర్ మాట్లాడుతూ,సత్యమే ఎప్పటికైనా జయిస్తుందని ఈ పరిణామం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.రాజకీయ కక్ష సాధింపులతో నాయకులపై నిందలు వేయడం ఆపాలని,ఇకనైనా అన్ని పార్టీలు ఆరోపణల రాజకీయాలు మాని అభివృద్ధి,ప్రజాసేవపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.పారదర్శక పాలన,ప్రజల సంక్షేమమే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ సీ.హెచ్ .వినోద్,ట్రెజరర్ అబ్దుల్ సాధిక్,వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్,టౌన్ సెక్రటరీ అబ్దుల్ వాహేద్‌తో పాటు సభ్యులు వసంత్‌రావు,షైక్ ఇమామ్,మహిళ నాయకురాలు లక్ష్మి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చించోలిబిలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు 'ప్రేరణ' సదస్సు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని చించోలి బి,జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చించోలి బి,ధని, ఆలూరు ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ స్పీకర్,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీ ఏ.మునీందర్ రాజు విద్యార్థులకు లక్ష్యసాధన,సమయ నిర్వహణ,పరీక్షల భయం పోగొట్టే అంశాలపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.అనంతరం వివిధ సబ్జెక్టుల నిపుణులు ఉషాకిరణ్,శంకర్,రవిరాజు, మజీద్,మహేశ్వర్,వెంకట్రావు, సునీత,సంతోషి మాతలు పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించే మెళకువలు,బిట్ పేపర్ విధానం,రివిజన్ టెక్నిక్స్‌పై విద్యార్థులకు వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ హామీ



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి దిశగా కీలక పరిణామం చోటుచేసుకుందిఇ.కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం కలిసి బైంసా మున్సిపల్ చైర్మన్ తూముల దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాలలో అత్యవసరంగా అవసరమైన సెంటర్ లైటింగ్ ఏర్పాటు మున్సిపల్ వాటర్ సదుపాయం కల్పించాలని ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య వివరించారు.విద్యార్థుల భద్రత,సౌకర్యం దృష్ట్యా ఈ రెండు అంశాలు అత్యంత ప్రాధాన్యత కలవని తెలియజేశారు.దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే సెంటర్ లైటింగ్ మున్సిపల్ వాటర్ సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా త్వరలో స్వయంగా కళాశాలను సందర్శించి మరిన్ని అవసరాలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.అదేవిధంగాఆ కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న నూతన కౌన్సిలర్ తాడోల శ్రీనివాస్,ప్రవీణ్,దిలీప్ కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడుతూ శాలువాలు,పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.కళాశాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు,సామాజిక సేవకులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## వైద్యుడిపై దాడికి నిరసనగా నిర్మల్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ధర్నా..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హైదరాబాద్‌లోని క్రేయాన్ హాస్పిటల్‌లో చిన్నారుల వైద్యుడు డాక్టర్ అభిషేక్ పై జరిగిన భౌతిక దాడి సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఈ అమానుష చర్యను నిరసిస్తూ రాష్ట్ర ఐఎంఏ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ లేన్ లో స్థానిక ఐఎంఏ వైద్యులు భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేస్తూ,వైద్యులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుఉతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్,ఇతర ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ,నిరంతరం ప్రజల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై ఇలాంటి దాడులు జరగడం సమాజానికి గొడ్డలి పెట్టు వంటిదని పేర్కొన్నారు.చిన్నారుల వైద్యు డు దాడి చేసిన నిందితులను గుర్తించిఇ వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని,అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని వారు డిమాండ్ చేశారు.ఆసుపత్రుల్లో వైద్యులకు,సిబ్బందికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,రక్షణ లేని వాతావరణంలో సేవలు అందించడం కష్టమని వారు హెచ్చరించారు.ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్ తో పాటు డా.అపాల చక్రధారి,డా. రమేష్,డా.రామకృష్ణ,డా. కృష్ణంరాజు,డా.పోలిశెట్టి సంతోష్ ,డా.రమన గౌడ్,డా. సచిన్ పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## విద్యార్థినుల గుండెల్లో ధైర్యం నింపిన 'పోలీస్ అక్క'



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ అక్క కార్యక్రమం విద్యార్థినుల్లో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది.జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ వినూత్న ఆలోచనల నుంచి పుట్టిన ఈ పథకంలో భాగంగా పోలీస్ అధికారులు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో ఒక కుటుంబ సభ్యుల్లా మమేకమయ్యారు.పోలీస్ అక్కలు విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో గడుపుతూ ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న సైబర్ నేరాలు,గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించడమే కాకుండా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలను సరళంగా వివరించారు.విద్యార్థినుల సమస్యలను,వారి మనసులోని ఆందోళనలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్న పోలీస్ అక్కలు వారికి కొండంత ధైర్యాన్ని అందించారు.కేవలం అవగాహనకే పరిమితం కాకుండా పిల్లలతో కలిసి భోజనం చేసి,రాత్రి వేళ పాఠశాలలోనే బస చేయడం ద్వారా వారిలో భద్రతా భావాన్ని రెట్టింపు చేశారు.మరుసటి రోజు ఉదయం విద్యార్థులతో కలసి యోగా కార్యక్రమం నిర్వహించి శారీరక,మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు.

## వెన్నెముక ట్యూమర్‌ను తొలగించిన స్వప్న ఆసుపత్రి వైద్యులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరో అరుదైన వైద్య రికార్డును సృష్టించింది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే తొలిసారిగా,వెన్నుముకలో ఏర్పడిన భారీ ట్యూమర్‌ను అత్యంత అధునాతన 'లామినోటోమి'పద్ధతిలో తొలగించి రోగికి పునర్జన్మ ప్రసాగించారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ సర్జన్ డాక్టర్ నాళం శశికాంత్ ఈ సర్జరీ వివరాలను వెల్లడించారు.లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన నాగభూషన్(45) గత కొంత కాలంగా తీవ్రమైన వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. అనేక ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేకపోవడంతో ఆయన స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆశ్రయించారు.జనరల సర్జన్ డాక్టర్ శశికాంత్,న్యూరో సర్జన్ డాక్టర్ సచిన్ ఆయనను పరీక్షించి ఎంఆర్ఐ స్కానింగ్ చేయించగా,వెన్నుపూసలోని డి3 నుండి డి8 వర్టిబ్రా మధ్య సుమారు11 సెంటిమీటర్ల పొడవైన భారీ స్పైనల్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు.

### అధునాతన శస్త్రచికిత్స..

సాధారణంగా ఇలాంటి ట్యూమర్లు పెరగడం వల్ల నడవడానికి ఇబ్బంది కలగడం,కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం,బ్యాలెన్స్ తప్పడం వంటి సమస్యలు ఎదురవుతాయి.పరిస్థితి తీవ్రమైతే మలమూత్ర విసర్జన కూడా ఆగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు.ఈ క్లిష్టమైన సర్జరీ కోసం (లామినోటోమి),(లామినో ప్లాస్టీ) అనే అత్యాధునిక టెక్నిక్స్‌ను వైద్య బృందం ఎంచుకుంది.వెన్నుపూస నరాలు దెబ్బతినకుండా ట్యూమర్‌ను తొలగించి,అనంతరం ఎముకను రీకన్‌స్ట్రక్షన్ (పునర్నిర్మాణం)చేశారు.దీని వల్ల భవిష్యత్తులో వచ్చే ఇతర శారీరక సమస్యలను కూడా నివారించవచ్చు,

### ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం..

లక్షల రూపాయల ఖర్చయ్యే ఈ అరుదైన శస్త్రచికిత్సను ప్రభుత్వం అందించే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా నిర్వహించడం విశేషం,ఉమ్మడి జిల్లాలోనే ఇలాంటి సర్జరీ చేయడం ఇదే మొదటిసారి అని వైద్యులు పేర్కొన్నారు.నిర్మల్ జిల్లా ప్రజలు ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపరేషన్ విజయవంతం కావడంతో రోగి బంధువులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కామారెడ్డి కి బయలుదేరిన బిజెపి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు..



**ప్రజాపక్షం/బైంసా :** కామారెడ్డి ఎమ్మెల్యే కాటసాని వెంకట రమణారెడ్డిపై ఇటీవల జరిగిన సంఘటన నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యేలు కామారెడ్డి బయలు దేరారు.అక్కడే బీజేఎల్పి సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో తగిన సమాధానం చెప్పనున్నారు.ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సమావేశం లో పాల్గొన్నారు.బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

## శాస్త్రీయ దృక్పథంతోనే పురోగతి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** సమాజంలోని ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడే మానవాళి పురోగతి సాధిస్తుందని,అందుకోసం విద్యార్థి దశలోనే పునాది వేయాలని ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకుని పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్ సి.వి రామన్ కనిపెట్టిన 'రామన్ ఎఫెక్ట్'సిద్ధాంతానికి గుర్తుగా ఈ సైన్స్ డే ను జరుపుకుంటామని అన్నారు.విద్యార్థులు మూస పద్ధతిలో కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల స్టాళ్లను,ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన వంటకాలను రుచి చూసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్ గైక్వాడ్,వి.డి.సి సభ్యులు,ఉపాధ్యాయులు బి.నరేందర్,టి.శంకర్,బి.రవికుమార్,వి నోద్ రాజ్,శోభారాణి,కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,కిషన్, ప్రసాద్ ,దీప్తి,స్వప్న పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ శివారు లో గల రాజ్యలక్ష్మి సహితా లక్ష్మీ నారాయణ దేవాలయంలో మొదటిరోజు ద్వాజారోహణ కార్యక్రమం,యాగ శాల ప్రవేశం మూల విరాట్ కి పచోపానిషత్తు లతో అభిషేక పూజ,నాగ పూజ ,అగ్రి ప్రతిష్టాపన,నవ గ్రహా పూజ నవ గ్రహా,వస్తూ,యోగిని మండపా క్షేత్రపాలక,మండపారాధన,శాంతిపాఠం,తులసిపూజ, మహా హారతి తీర్థ ప్రసాదము వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ వేద ప్రణీత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గంగాధర్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని ఓల గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ అరుణ రమణ రావు ఐదు వేల రూపాయలు నగదు సహాయం చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబం ఇంటిని పరిశీలించారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.సర్పంచ్ కట్ట రవి,వి.డి.సి చైర్మన్ నర్సింలు,సదశివ పటేల్,సుదర్శన్ పటేల్,మల్లేష్,రాందాస్ తదితరులు ఉన్నారు.

## సివి రామన్ సేవలు మరువలేనివి..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలంలోని ఆడెల్లి గ్రామంలోని లోటస్ అడ్వాన్స్ స్కూల్లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సదర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విష్ జోసెఫ్ మాట్లాడుతూ సివి రామన్ సేవలు మరువలేనివి అని భౌతిక శాస్త్రంలో అతని ప్రయోగాలు రామన్ ఎఫెక్ట్ ప్రయోగాలకు భారతదేశంలోని గాక ప్రపంచావ్యాప్తంగా గొప్ప ప్రశంసలు దక్కాయని తెలియజేశారు.పాఠశాల కారస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్ మాట్లాడుతూ వ్యక్తి దైనందిన జీవితంలో సైన్స్ ప్రముఖ ప్రాత్ర వహిస్తుందని నాటికి నేటికీ సైన్స్ మూలాన ఎన్నో మార్పులు జరిగాయని ఈ మార్పుల వలన అనేక దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం / రెబ్బెన :** నారాయణపూర్ గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ మాదాసు రవీందర్ తెలిపారు. అసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని నారాయణపూర్ యూపీఎస్, ప్రైమరీ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణానికి శనివారం ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే గ్రామంలోని బిసి కాలనీలో ఉన్న వాటర్ ట్యాంకును గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ప్రజా బాటలో ఉంటూ సమస్యలను త్వరితగతిన తీరుస్తానని హామీ ఇచ్చారు.పస ర్పంచ్ జగదీష్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 39 ఏళ్ల నిబద్ధతకు నిదర్శనం నాగేశ్వర రావు

**ప్రజాపక్షం / కాసిపేట :** సింగరేణి సంస్థలో బదిలీ ఫిల్లర్‌గా ప్రస్థానం ప్రారంభించి, 39 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించిన సూరంపూడి నాగేశ్వర రావు అందరికీ ఆదర్శప్రాయుడని కాసిపేట 1 గని మేనేజర్ సతీష్ కొనియాడారు. మందమర్రి ఏరియా కాసిపేట 1 గనిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన నాగేశ్వరరావుకు శనివారం గని ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. క్రమశిక్షణతో కూడిన సుదీర్ఘ సేవలు అందించారని పేర్కొన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కలవేని శంకర్, జిల్లా అధ్యక్షులు లక్ష్మన్, ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బన్న లక్ష్మన్ దాస్, ఏఐటియుసి నాయకులు చిప్ప నర్సయ్య, బియ్యల వెంకట స్వామి, మీనుగు లక్ష్మీ నారాయణ, టిబిజికెఎస్ నాయకులు బైరి శంకర్, అఫ్జల్, సిఐటియు నాయకులు శ్రీధర్, రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, అండర్ మేనేజర్ భూక్య సుమన్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, వివిధ యూనియన్ల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలోని గని కార్మికులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 202526 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి మాసానికి సంబంధించిన ప్రగతి వివరాలను శనివారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఏరియాకు ఫిబ్రవరి నెలలో 5,40,700 టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా, 1,87,955 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. భూగర్భ గనుల్లో ఎస్సార్పీ1, ఆర్కే న్యూ టెక్ గనులు 100 శాతం లక్ష్య సాధన చేయగా, ఆర్‌కె 5, ఎస్ఆర్‌పి 3, 3ఎ, ఐకె 1ఏ గనులు మెరుగైన ప్రగతి సాధించాయని వివరించారు. ఉపరితల గనుల్లో కాంట్రాక్టర్ల ఒప్పంద సమస్యల వల్ల ఓబీ తొలగింపు జాప్యమై బొగ్గు ఉత్పత్తికి కొంత అంతరాయం ఏర్పడిందన్నారు. కారుణ్య నియామకాల కింద ఇప్పటి వరకు 3,828 మందికి ఉద్యోగాలు కల్పించామని, విశ్రాంత ఉద్యోగుల కోసం 9,737 మెడికల్ కార్డులు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ నడి ఒడ్డును 'హరిత' మారణహోమం!

### అభివృద్ధి పేరిట వినాశనం..అధికారుల సాక్షిగా పచ్చని చెట్ల ఊచకోత..!



**ప్రజాపక్షం/నిర్మల్ :** ఒకవైపు భానుడి భగభగలు మొదలై జనం అల్లాడిపోతుంటే,మరోవైపు బాటసారులకు నీడను ,చల్లదనాన్ని ఇచ్చే పచ్చని చెట్లపై గొడ్డలి వేటు పడింది. జిల్లా కేంద్రంలోని నడి ఒడ్డున ఉన్న జెడ్పీ (జెపి)కార్యాలయ ప్రాంగణంలో సాక్షిగారు నిర్ధాక్షిణ్యంగా నరికివేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ మొక్కలు నాటాలని పిలుపునిస్తుంటే,కీలకమైన ప్రభుత్వ కార్యాలయ ఆవరణలోనే పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది.అభివృద్ధి పేరిట జరుగుతున్న ఈ వినాశనం పట్ల పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

### వేసవి కాలంలోనే ఈ గొడ్డలి వేటా..? అధికారుల తీరుపై ప్రజల మండిపాటు..!

జిల్లా అధికారుల కళ్లముందే పచ్చని పందిరిలా ఉన్న చెట్లు నేలకొరగుతుంటే,అడ్డుకోవాల్సిన వారే మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.వేసవి కాలం ఆరంభంలోనే ఇలాంటి చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రజలు నిలదీస్తున్నారు.కార్యాలయానికి వచ్చే వారికి ఆహ్లాదాన్ని,చల్లదనాన్ని ఇచ్చే చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా,మూగజీవాలకు ఆశ్రయం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అరాచకం చోటు చేసుకుందని స్థానికులు మండిపడుతున్నారు.

### తక్షణమే విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ ..!

ఈ ఘటనపై ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేస్తూ,జెడ్పీ కార్యాలయంలో చెట్లను నరికిన బాధ్యులపైనే కాకుండా ,ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,అసలు ఏ కారణంతో ఈ చెట్లను నరికివేశారో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరుతున్నారు.నరికివేసిన ప్రతి చెట్టుకు బదులుగా అదే ప్రాంతంలో కొత్త మొక్కలు అధికారులు తీసుకోవాలని నిర్మల్ ప్రజలు ముక్తకంఠంతో విన్నవిస్తున్నారు.పర్యావరణాన్ని కాపాడాల్సిన వారే భక్షకులుగా మారితే ఇక పచ్చదనం ఎలా వర్ధిల్లుతుందని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

## వివేకానంద విద్యానికేతన్‌లో 'కల్చరల్ కార్నివాల్ -2026

**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :** మండల కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో'కల్చరల్ కార్నివాల్ 2026' వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవగా జరిగాయి.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలను చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సామాజిక విలువలు,క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థులు అంకితభావంతో చదివి దేశాభివృద్ధికి తోడ్పడే శాస్త్రవేత్తలుగా,సైనికులుగా ఎదగాలని ఆకాంక్షించారు.పెద్దలను గౌరవిస్తూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి.వివిధ సినీ,జానపద గేయాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిపాఠశాల కరస్పాండెంట్ మంచిరాల శ్రవణ్ కుమార్,డైరెక్టర్లు కరిపే రాజు,గుమిడియాల రాజభూషణ్,ప్రధానోపాధ్యాయిని మంచిరాల సాయి మాధురి, వార్డు మెంబర్ మజారుద్దీన్‌తో పాటు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# దర్జీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**ప్రజాపక్షం / మందమర్రి :** దర్జీల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవాలని మేరు సంఘం ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్ కోరారు. మందమర్రి పట్టణంలోని హనుమాన్ దేవాలయ ఆవరణలో శనివారం మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మేరు సంఘం గౌరవ అధ్యక్షులు స్వర్గీయ రాయబారపు జనార్ధన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం అతిథుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ టైలర్లు, బోటిక్ నిర్వాహకులు, మగ్గం పని చేసే వారికి సబ్సిడీలు, పనిముట్లు అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వ్యాపారులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీలు ఇప్పించేందుకు, మార్కెట్ కమిటీ ద్వారా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ఉపాధ్యక్షులు గట్ల సారంగపాణి, గంగన్న, రాయబారపు సుజిత్, కీర్తి శ్రీనివాస్, రాయబారపు రజిత, చంద్రయ్య, శివకుమార్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, రాము, మూర్తి, శంకర్, గౌస్, కొమురయ్య, గోపి, నరేష్, నస్రిన్, షాహీన్, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఎంపిఒ మృతి

**ప్రజాపక్షం / మందమర్రి :** రోడ్డు ప్రమాదంలో మందమర్రి మండల పంచాయతీ అధికారి ములకల సత్యనారాయణ (52) అక్కడికక్కడే మృతి చెందారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఐబి సమీపంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. సత్యనారాయణ రామ్‌నగర్‌లోని తన నివాసం నుండి కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఐబీ వద్దకు రాగానే శ్రీరాంపూర్ నుండి లక్షెట్టిపేట వైపు అతివేగంగా వెళ్తున్న లారీ ఆయన బైక్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సత్యనారాయణ ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ తిరుపతి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు కలెక్టర్లు, ఎంపిడిఒలు, ఎపిఒలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో కూలీలతో సమావేశాలు నిర్వహించి పనికి వచ్చేలా ప్రోత్సహించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పని కల్పనలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సబ్జెక్టుపై పట్టు-మార్కులు కొట్టు

### పది విద్యార్థులకు 'విజయ స్ఫూర్తి'సదస్సు..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధించి,వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) పి.సదానందం పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో దిలావర్‌పూర్,బస్సపల్లి,గుండంపల్లి,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థుల కోసం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విజయ స్ఫూర్తి కెరీర్ గైడెన్స్' అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వాడేకార్ లక్ష్మన్ విద్యార్థులను పరీక్షలకు మానసికంగా సిద్ధం చేశారు.పరీక్షలకు మిగిలి ఉన్న ఈ 13 రోజులను ప్రణాళికాబద్ధంగా ఎలా ఉపయోగించుకోవాలో వివరిస్తూ,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ప్రధానమంత్రి 'మన్ కీ బాత్' ద్వారా విద్యార్థులను ఉత్సాహపరచడం హర్షించదగిన విషయమని పేర్కొంటూ,విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేయాలనిన సూచించారు.అనంతరం విషయ నిపుణులు డి,ఎల్,ఎన్.చారి(తెలుగు),రాథోడ్ నరేంధర్(హిందీ),ఎ.రామ్మోహన్(ఇంగ్లీష్),జి.శేఖర్(గణితం),ఎ.నాగాభూషణం(భౌతిక శాస్త్రం),ఎస్.పోశెట్టి(జీవశాస్త్రం)ఎస్.మధుసూదన్(సాంఘిక శాస్త్రం) విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో మార్కులు సాధించే సులభమైన చిట్కాలను వివరించారు.ప్రతి విద్యార్థితో మేము తప్పకుండా పాస్ అవుతాము అనే ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో గుండంపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.మధుసూదన్,ఎం.ఆర్.సి సిబ్బంది నవీన్,గంగన్నతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై గ్రామస్థులకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామంలో గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న నిబందనలు, భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కులు, భాద్యతల గురించి తెలియజేశారు. ప్రతీ మనిషి సమానమేనని, కుల మత, బేదాలు పాటించకూడదని, పిల్లలను తప్పనిసరిగా బిద్యాభ్యాసం చేయించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ సాయిలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్, పోలీసు అధికారులు, గ్రామపాలనాధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

**ప్రజాపక్షం / దండేపల్లి :** దండేపల్లి మండలం గూడెం సమీపంలోని గోదావరి నది వంతెనపై శనివా రం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద ంలో ఆకుల అక్షయ్ కుమార్ (23) అనే యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్ఐ తహసీనోద్దీన్ తె లిపిన వివరాల ప్రకారం.. గూడెం గ్రామానికి చెందిన అక్షయ్ కుమార్ తన బంధువు రాజేందర్ ను జగిత్యాల జిల్లా రాయపట్నం లో దింపి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. ఈ క్రమంలో వం తెనపైకి రాగానే అతివేగంగా వచ్చిన లారీ అక్షయ్ బైక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన అక్షయ్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం మంచిర్యాల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల సున్నంబట్టి వాడకు చెందిన తాటికొండ రవీందర్ (55) వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం 11 గంటల సమయంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య శ్యామల, కుమారులు సాయి, విజయ్ ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు జిఆర్పి ఎస్ఐ మహేందర్ ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ కేంసారం సంపత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 2 వ విడత వార్డు మెంబర్ల శిక్షణ తరగతులు ముగింపు

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండల పరిషత్ కార్యాలయంలో 17 నుంచి 28 వరకు వార్డు సభ్యుల జనరల్ ఓరియంటేషన్ శిక్షణ, తరగతులు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామపరిపాలన వ్యవహారాల వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులు శనివారం ఘనంగా ముగిసాయి. మొదటి విడతలో 72 వార్డు మెంబర్ల శిక్షణకు హాజరు కాగా 2వ విడతలో 70 మంది వార్డు మెంబర్లు హాజరయ్యారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, నిధులు, వార్డు సభ్యుల బాధ్యతలపై సమగ్ర శిక్షణనిచ్చారు. ఎంపీడీఓ శివాజీ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని చెప్పుకొచ్చారు. గ్రామాలను అభివృద్ధిలో నడిపించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ తరగతులు టీఓటీలుగా మల్లేష్, మహేందర్, రామకృష్ణ, స్వప్న అందరికి అర్థమయ్యేలా శిక్షణనిచ్చారు. శిక్షణ ముగింపులో మండల ప్రజాపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీ, వినయ్, ఆధిత్య పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/భీమ్‌గల్: మండల కేంద్రంలో శనివారం కళ్యాణలక్ష్మీ , షాదీముబారక్ చెక్కులను మంజూరైన లబ్ధిదారులకు శనివారం అందజేసినట్లు చైర్‌పర్సన్ బోదిరె నాగమణి స్వామి తెలిపారు.28మంది లబ్ధిదారులకు చెక్కులను అందించామన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మీ చెక్కులు త్వరగా వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య, కమీషనర్ గోపు గంగాధర్, కౌన్సిలర్లు సందీప్, తోట సతీష్, అంజుమ్, సంగ్యానాయక్, పర్స కుశలత అనంతరావు, నీలం రవి, బోదిరె లావణ్య, నర్సయ్య, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. తెలంగాణ పంచాయతీ చట్టంలోని ముఖ్యాంశాలు, గ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ, ఉపాధి హామీ చట్టం, తదితర అంశాలపై శిక్షనాధికారులు భరత్ స్వరూప్, శ్రీకాంత్, ప్రవీన్, సురేష్‌లు శిక్షణనందించారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీఓ గంగా మోహన్, సూపరింటెండెంట్ రమణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/వీణవంక: వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు వద్ద ధరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆద్వర్యంలో 12 గ్రామాలకు గాను 26 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల 52 వేల 500 చెక్కులు వచ్చాయి. ఈ మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు చేతుల మీదుగా స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి అందజేశారు. మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్, కామిడి శ్రీపతిరెడ్డి, సునీల్, నల్లకొండల్‌రెడ్డి, ఈదునూరి పైడికుమార్, రామకృష్ణ తదితరులున్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఐఎన్‌టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా శనివారం ఆయన ఆర్కె 7, ఆర్కె న్యూటెక్ గనులను సందర్శించి కార్మికులతో ముచ్చటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు సారథ్యంలో ఆర్కె న్యూటెక్ గనిలో పదవీ విరమణ పొందుతున్న ఐఎన్‌టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐరెడ్డి తిరుపతి రెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి రెడ్డి కార్మికుల వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి, యూనియన్ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భీమ్ రావ్, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, ల్యాగల శ్రీనివాస్, ఏ. రవీందర్ రెడ్డి, అశోక్, కిషన్, మహేందర్, సత్యనారాయణ, పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆవిష్కరణలు చేయాలి



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : శాస్త్రాన్ని అర్థం చేసుకుని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి పిలుపునిచ్చారు. కళాశాలలోని బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ విభాగాల ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విభిన్న శాస్త్రీయ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా ధోరణిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పూలు, మొక్కల నుంచి సహజ రంగులను తయారు చేసిన విద్యార్థుల సృజనాత్మకత పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అభినందించారు. కెమిస్ట్రీ విభాగ అధ్యాపకురాలు ఉమ మాట్లాడుతూ.. నోబెల్ విజేత సివి రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని శాస్త్ర విజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. నిత్యజీవితంలో ఉపయోగించే రాగులు, సామలు, కొర్రలు వంటి తృణధాన్యాల శాస్త్రీయ విలువలను వివరిస్తూ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే భూసార రక్షణ



ప్రజాపక్షం / పెంచికలపేట : రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారానే మట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. మండలంలోని కమ్మర్‌గాం గ్రామంలో శనివారం ఎన్ఎంఎన్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవామృతం, ఘనజీవామృతం, వర్మీ కంపోస్ట్ వంటి సహజ ఎరువుల తయారీ విధానం, వాటి వినియోగం గురించి రైతులకు వివరించారు. మట్టి పరీక్షల ప్రాముఖ్యతను తెలుపుతూ.. ప్రకృతి సాగు ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ర సులోచన గౌడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణ, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీస్ ప్రతినిధి వెంకటేష్, సీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్‌కు ప్రొటోకాల్ దక్కాలి

### బిఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రొటోకాల్ వివాదం తలెత్తింది. మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితకు వేదికపై సీటు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ కౌన్సిలర్లు శనివారం నిరసన చేపట్టారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ చైర్మన్‌కు వేదికపై స్థానం కల్పించకపోవడంపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌కు సముచిత గౌరవం ఇచ్చేవారని, ఇప్పుడు కొత్త నిబంధనల పేరుతో మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడం సరికాదని మున్సిపల్ కమిషనర్ తిరుపతితో వాగ్వాదానికి దిగారు. మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు స్పష్టం చేశారు. వివాదం ముదరడంతో సమావేశం నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పట్టణ సీఐ ఘటనా స్థలానికి చేరుకుని కౌన్సిలర్లను శాంతింపజేశారు. అధికారుల మధ్యవర్తిత్వంతో పరిస్థితి అదుపులోకి రావడంతో సమావేశం తిరిగి కొనసాగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజ అభివృద్ధి

ప్రజాపక్షం / సిర్పూర్ టి : శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని సిర్పూర్ టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివుడు పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండల కేంద్రంలోని పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్త్రవేత్తల కృషిని గుర్తు చేస్తూ నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి వెంకటేశ్వరరావు సేవలు అమోఘం

ప్రజాపక్షం / మందమర్రి : సింగరేణి సంస్థ అభివృద్ధికి గుబ్బల వెంకటేశ్వరరావు అందించిన సేవలు చిరస్మరణీయమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ కొనియాడారు. మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో సూపరింటెండెంట్ (సర్వే)గా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా శనివారం ఎల్లందు క్లబ్‌లో వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. సుదీర్ఘకాలం సంస్థకు అంకితభావంతో సేవలందించి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన సభలో ఎస్ఓటు జిఎం జివిఎల్. ప్రసాద్, డిజిఎం (పర్సనల్) అశోక్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం

ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి ఏరియాలో ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని డిజిఎం (పర్సనల్) సిహెచ్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం మందమర్రి ఏరియా కార్యాలయంలో పర్సనల్ విభాగ అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. కారుణ్య నియామకాల ప్రక్రియలో జాప్యం లేకుండా అర్హులకు తక్షణమే నియామకాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి జీరో పెండెన్సీ లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు కార్తిక్, వంశీ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై వేటు.. ఏడు ట్రాక్టర్లు సీజ్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అధికారులు అడ్డుకున్నారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి ఇసుక రీచ్ నుండి శుక్రవారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో తోటి ట్రాక్టర్ యజమానులు అడ్డుకుని నిలదీశారు. అధికారుల కళ్లు గప్పి కొంతమంది అక్రమార్కులు నిరంతరం ఈ దందాకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లతో పాటు మొత్తం ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంబంధిత యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాపక్షం / జన్నారం : విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పొనకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ పిలుపునిచ్చారు. జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను సర్పంచ్ స్వయంగా పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించారు. చక్కటి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పాఠశాల చైర్ పర్సన్ మూల రేణుక, ఉపాధ్యాయులు రాజేశం, శ్రీకాంత్, వనిత, సుజాత, నస్రీన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బైంసాలో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా,ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.కళాశాల సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా,సమాజ సమస్యల పై శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించే దిశగా ప్రేరణనిచ్చింది.ఈ సందర్భంగా భారతదేశానికి గర్వకారణమైన మహా శాస్త్రవేత్త సి.వి.రమన్ జీవిత విశేషాలు,ఆయన సాధించిన విజయాలు,'రామన్ ఎఫెక్ట్'యొక్క ప్రాముఖ్యతను వివరించారు.1928 ఫిబ్రవరి 28న ఆయన చేసిన ఈ గొప్ప ఆవిష్కరణకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్‌డే జరుపుకుంటున్నామని జంతు శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ కొసారి సంతోష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్రోళ్ళ బుచ్చయ్య మాట్లాడుతూ..శాస్త్ర విజ్ఞానం మన జీవితానికి పునాది అని,సమాజ అభివృద్ధి శాస్త్రీయ ఆలోచనలపై ఆధారపడిందని అన్నారు.విద్యార్థులు మూఢనమ్మకాల నుండి దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథాన్ని అలరచుకోవాలని సూచించారు.ప్రతి సమస్యకు శాస్త్రీయ పరిష్కారం ఉంటుందని,పరిశోధనాత్మక దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచారు.అదేవిధంగా,ప్రస్తుత కాలంలో విస్తరిస్తున్న డయాబెటిస్ వంటి జీవనశైలి వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సరైన ఆహారపు అలవాట్లు,నియమిత వ్యాయామం,ఆరోగ్యకర జీవన విధానం పాటించడం ద్వారా డయాబెటిస్‌ను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆరేరాజు ,జాదవ్ ఓం ప్రకాష సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలు, శాస్త్రీయ ప్రసంగాలు,ప్రశ్నోత్తర కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డా.శంకర్, డా. కల్పన, దివ్య,మజార్ అహ్మద్, శ్రావణ్య, కిషన్, అర్షియా సుల్తానా,సురేందర్,అబ్దుల్లా,ఇర్ఫాన్ తదితర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



**పెంచికలపేట :** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పెంచికలపేట పిఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల సూచించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నోబెల్ విజేత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, భారతి, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, గంగ, భవాని, సమ్మయ్య, సంతోష్, లక్ష్మి, నాగరాణి, విజయ్, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

**బాల్కొండ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు



స్వయంగా తయారుచేసిన సైన్స్ పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహించామన్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా వారు తయారుచేసిన పరికరాలపై వాటి పని విధానంపై వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ సైన్స్‌కు మన జీవితంతో విడదీయరాని సంబంధముందని, మనం అనుభవిస్తున్న సకల సౌలభ్యాలు, సౌకర్యాలు సైన్స్‌తోనే సాధ్యమైందని అందుకు కృషి చేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరూ శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలోని మూఢత్వాన్ని తొలగించగలమన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి వాటి ఉపయోగమనే అంశంపై సెమినార్ నిర్వహించి ప్రతిభ కనబర్చి విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్, గోపి, శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు రాంకిషన్, రూప, శంకర్, సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండలంలోని చిన్నాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో విజ్ఞానమేళ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల చిన్నగంగాధర్, ఎఎపిసి చైర్మన్ జమీల, ఉపసర్పంచ్ రమేష్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. సైన్స్‌మేళాతో విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచన దృక్పథం పెంపొందించబడుతుందని తద్వారా భావితరాల శాస్త్రవేత్తలుగా తయారు కావలన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సుదర్శన్, రామకృష్ణరెడ్డిలు, శారదరాణి, ప్రవీన్‌కుమార్, రమణాచారి, రాంరెడ్డి, సురేందర్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవడం ఖాయం

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవడం ఖాయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98మంది లబ్దిదారులకు 36లక్షల విలువ చేసే సియంఆర్ఎఫ్ చెక్కులను 5మండలాల పరిధిలోని లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమం సమపాళ్లుగా ప్రజలకు అందిస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో హుజురాబాద్‌లో ఏ ఎన్నిక జరిగినా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయగా దాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి ఆగం అవుతున్నారని అన్నారు. ఇకపై హుజురాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని భూస్థాపితం అయిందని అన్నారు. పెద్దవారితో పోల్చుకుంటే పెద్దోడైపోతామని కౌశిక్ రెడ్డి పగటి కలలు కంటున్నాడని, ఎన్నికలైనా ఇతర విషయాల్లో దూరి అనవసరపు ఇష్యూలో కలగజేసుకుని తన పరువు పోగొట్టుకోవడమే కాదు, హుజురాబాద్ పరువు కూడా తీస్తున్నాడని కౌశిక్ రెడ్డిపై మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇంకోసారి చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## న్యాయసేవా సహాయకులకు చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** న్యాయసేవా సహాయకులుగా చట్టాలపై అవగాహన కలిగి సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందించుటకు న్యాయ పరిజ్ఞానం ఎంతో తోడ్పడుతుందని జిల్లా న్యాయ సేవా సంస్థ మెంబర్, అడ్వకేట్ మాణిక్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాసంస్థ సమావేశ మందిరంలో పారా లీగల్ వాలంటరీలకు (న్యాయ సేవా సహాయకులకు) న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ సేవా సహాయకులుగా చట్టాలపై అవగాహన ఉండాలని, సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర హైకోర్టుల ఆద్వర్యంలో మిడిఏషన్ సెంటర్లు, వాటి నిర్వహన ఆవశ్యకత ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని అన్నారు. న్యాయసేవా సహాయకులకు సమాజంలోని రుగ్మతలపట్ల, వాటిని పరిష్కరించే దిశగా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉన్నట్లయితే




న్యాయార్తులకు త్వరితగతిన న్యాయం జరగడంతో పాటు ధన, కాల వ్యయాన్ని లేకుండా న్యాయాన్ని అందించవచ్చునని అన్నారు. ఈ సందర్బంగా అసిస్టెంట్ లీగల్ హెర్ కౌన్సిల్ సభ్యులైన ప్రమోద్ సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్రవంతి, నాగేంద్ర, శ్రావణ్ కుమార్, పానెల్ అడ్వకేట్లు, పిఎల్‌విలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్నిలో పౌర హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/బోధన్:** వర్ని మండలం శంకోరా గ్రామ పంచాయతీలో శనివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ని తహసీల్దార్ సాయిలు స్వేచ్ఛ సమానత్వం సోదర భావం అనే అంశాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా జీవించాల



న్నారు. గ్రామ సర్పంచ్ నరసింహ, ఎంపీఓ మారుతి, ఎస్సై రాజు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శిరీష, ఏఎన్ఎం సునీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సఫారీ వాహనాల ప్రారంభం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్, డొంకేశ్వర్ మండలంలో శనివారం ఏకో టూరిజంలో భాగంగా రాష్ట్ర అటవీ సంరక్షణ అదికారిణి సఫారి వాహనాలను ప్రారంభించారు. ఒక్కొక్క వాహనానికి సుమారు 45 లక్షలు ఖర్చు చేసింది. శ్రీరాంసాగర్ అందాలు చూడటానికి వినియోగిస్తారు. చిన్నయానం నుంచి బాసర వరకు గోదావరి నది వెంట ఈ వాహనాలు తిరుగుతాయి. ఆమె వెంట జిల్లా అటవీ అధికారులు ఉన్నారు.

## ఐదు పంచాయతీల పన్నులు ఏకగ్రీవం

**ప్రజాపక్షం / నందిపేట్ :** డొంకేశ్వర్ మండలంలో చిన్నయానం, గంగాసముందర్, కోమట్‌పల్లి, గాదేపల్లి, దత్తాపూర్ గ్రామాలలో ఇంటికి పన్నులు వందశాతం వసూలు చేశారు. ఇలా వసూలు చేసిన గ్రామ కార్యదర్శులపై అదికారులు అబినందించారు. మిగతా గ్రామ పంచాయతీలు తొందరలో పూర్తిచేస్తామని వారు చెప్పారు.

## ఐ హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించిన చైర్ పర్సన్

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్, హెడ్ ఫోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో స్తంబాలకు శనివారం బోధన్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి ఐ మ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించారు. మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ ఎలక్ట్రిషన్స్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ టి.మనోహర్ ఆద్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు, అమృత్ 2.0 పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.